అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1 హన్మకొండ, వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్
సోమవారం 13 ఫిబ్రవరి 2023







- సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గం
- జీవో- 60 ప్రకారం పంచాయతీ కార్మికులకు
- వేతనాలు పెంచాలి
- జిఓ-51 రద్దు చేయాలి
- పాదయాత్ర హైదరాబాద్‌కు చేరుకోక ముందే సమస్యలు పరిష్కరించాలి : సీఐటీయూ రాష్ట్ర నేతలు

కార్మిక హక్కులను కాలరాస్తున్న బీజేపీ

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయప్రతినిధి

కార్మికుల హక్కులను కేంద్ర ప్రభుత్వం కాల రాస్తుందని, సమానత్వం లేని పాలనను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగిస్తూ గ్రామపంచాయతీ కార్మికులను అన్యాయానికి గురి చేస్తున్నాయని సీఐటీయూ రాష్ట్ర నాయకులు ఆరోపించారు. రాష్ట్రంలోని గ్రామపంచాయతీలలో పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ ఆధ్వర్యంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు అధ్యక్షతన చేపట్టిన పాదయాత్ర ప్రారంభ కార్య క్రమంలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జే. వెంకటేష్, రాష్ట్ర నాయకులు రాజారావు, ఎస్ రమ, డీజీ నర్సింగారావు మాట్లాడారు. గ్రామపంచాయతీల్లో పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో తెలంగాణ ప్రభుత్వం విఫలమైందన్నారు. సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గం అన్నారు. ఎర్రజెండా సాక్షిగా సీఐటీయూ ఆధ్వర్యంలో హక్కులను సాధించుకుంటామని స్పష్టం చేశారు. కష్టకాలంలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేవని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏమైనా పదవులు అడిగామా వేతనాలు పెంచమని కోరుతున్నామని తెలిపారు. సఫాయన్న సలామన్న సీఎం మాటలు ఏమయ్యాయని ప్రశ్నించారు. పెట్టి చాకిరిలో మగ్గుతున్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రైతాంగ పోరాట స్ఫూర్తితో పాలకుర్తి గడ్డ నుండి పాదయాత్రను ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఈ ప్రాంతం నుండే రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ఎర్రబెల్లి దయాకర్‌రావు పనిచేస్తున్నారని, నేటి నుండి ప్రారంభమయ్యే పాదయాత్ర 15 రోజుల పాటు కొనసాగుతుందని అన్నారు. 28న హైదరాబాద్ కు పాదయాత్ర చేరుకుంటుందని అన్నారు. రాష్ట్ర బడ్జెట్లో పంచాయతీ కార్మికుల వేతనాలు పెంచుతూ జీవో అమలు చేయాలని పాదయాత్ర సందర్భంగా ప్రకటన ప్రభుత్వం వెలువరించాలని డిమాండ్ చేశారు. జీవో 60 ప్రకారం పంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచాలని, జీవో 51 రద్దుచేసి మల్టీపర్పస్ విధానాన్ని కి స్వస్తి పలకాలని అన్నారు. జనాభాకు అనుగుణంగా గ్రామపంచాయతీ సిబ్బందిని నియమించాలని పాదయాత్ర సందర్భంగా సమస్యలు పరిష్కరించకుంటే రాబోవు ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వాన్ని దండిస్తామని స్పష్టం చేశారు. పాదయాత్ర సందర్భంగా తెలంగాణ రైతాంగ సైదా పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు పాదయాత్రను ప్రారంభించడంతో మండల కేంద్రంలో గల ప్రగతి విద్యాలయంలో ఏర్పాటుచేసిన భోజన విరామం అనంతరం మండలంలోని విసునూర్ దేశ్ముక్ రాపాక రామ్ చంద్ర రెడ్డి గడి గేటును సందర్శించి పరిశీలించారు. విసునూరు నుండి మైలారం మీదుగా దేవరుప్పుల మండలం ధర్మపురం గ్రామానికి పాదయాత్ర చేరుకుంది. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సీఐటీయూ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్రకు బీఆర్‌కేవీఎస్ అనుబంధ గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు యజ్ఞ నారాయణ, ఆర్కే నాయుడులు సంఘీభావం తెలిపారు. సమస్యల పరష్కారానికి పాదయాత్రకు గ్రామపంచాయతీ కార్మికులు మద్దతు తెలిపి పాదయాత్రను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలు సంఘాలు, పలువురు నాయకులు విరాళాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు చాగంటి వెంకటయ్య, గ్యార పాండు, గణపతి రెడ్డి, మహేష్, వినోద్ కుమార్, యాటల సోమన్న, సునీత, పద్మశ్రీ, సుకన్య ప్రజా సంఘాల నాయకులు మాచర్ల సారయ్య, చందు నాయక్, సోమ సత్యం, జీపీ కార్మికులు పాల్గొన్నారు.















ప్రభుత్వ భూములు గుర్తించి పేదలకు పట్టాలివ్వాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-గోవిందరావుపేట

జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ భూములను గుర్తించి పేదలకు నివాస స్థలాలకు పట్టాలు ఇవ్వాలని సీపీఐ(ఎం) ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం మండలం లోని పస్రాలో గుడిసెవాసుల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన తుమ్మల వెంకటరెడ్డి మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమవుతున్నా రెవెన్యూ అధికారులు పట్టించుకోవడంలేదని అన్నారు. ఒదుకు 109 సర్వే నెంబర్ భూములే నిదర్శనం అన్నారు. రెవెన్యూ రికార్డుల్లో ప్రభుత్వ భూమి పేరుతో రికార్డు ఉన్నదని, అది కొంత మంది రైతులు కౌలుకు తీసుకున్నట్టు పేర్కొన్నారు. కానీ, ఆ భూములు వారాధీనంలో లేవన, వారు అమ్ముకున్నారనిఅన్నారు. ఇప్పుడు గుడిసెలు వేసుకున్న భూమి కూడా గతంలో ప్రభుత్వ భూమి అని జూన్ 2022న ప్రభుత్వం పేర్కొందన్నారు. కొంతమంది భూస్వాములు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న క్రమంలో పేదలను సమీకరించి సీపీఐ(ఎం) గుడిసెలు వేసిందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కానీ, రెవెన్యూ అధికారులు ఈ భూమిలో అక్రమ పట్టా ఇచ్చి న కృష్ణారెడ్డికి ఈ భూమి మీద హక్కు ఉన్నాయని పేర్కొనడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వం అక్రమ పట్టా రద్దు చేసి గుడిసెలకు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు.లేదంటే ఆ భూములను తామే గుర్తించి నివాస స్థలాలు లేని పేదలను సమీకరించి గుడిసెలు వేయిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు పొదిళ్ల చిట్టిబాబు, తీగల ఆదిరెడ్డి, సంజీవ, జిట్టబోయిన రమేష్, శారద, సువర్ణ రాజేశ్వరి, సరిత, సోహెల్, అంజాద్ తదితరులు పాల్గొన్నారు.



మహాశివరాత్రి ఉత్సవాలకు ముస్తాబవుతున్న రామప్ప ఆలయం

నవతెలంగాణ - ములుగు

వెంకటాపూర్ మండలంలోని పాలంపేట గ్రామంలోని ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన రామలింగేశ్వర ఆలయం మహాశివరాత్రి ఉత్సవాలకు ముస్తాభవుతోంది. ఈనెల 18 నుంచి జరగనున్న మహాశివరాత్రి వేడుకలకు రామప్ప ఆలయాన్ని ఏర్పాట్లను అధికారులు సిద్ధం చేస్తున్నారు. మహాశివరాత్రి వేడుకలు మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్టు ఆలయ (ఈవో) బిల్లా శ్రీనివాస్ తెలిపారు. తొలి రోజు ఈ నెల 18న శివపార్వతుల కళ్యాణం, జాగరణ ఉంటుందని వివరించారు. 19న ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఉంటాయన్నారు. 20న అగ్నిగుండ మహెూత్సవం తదితర కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. జన జాగరణ సమయంలో కళా నృత్య ప్రదర్శనలు, తదితర సాంస్కృతిక కార్యక్రమాలు దేవదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్టు తెలిపారు. సందర్శకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఇంటర్‌మీడియట్ ప్రయోగ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

- జిల్లా వ్యాప్తంగా 13 కళాశాలలు...
- హాజరుకానున్న 1487మంది విద్యార్థులు

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలో ఇంటర్‌మీడియట్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ, బైపీసీ విద్యార్థులకు ఈనెల 15వ తేది నుండి మార్చి 2వ తేదీ వరకు 15 రోజుల పాటు మూడు విభాగాల్లో జరిగే ప్రయోగ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని 11 మండలాల్లో 13 కళాశాల నుండి 1487 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. ఒకేషనల్ ప్రథమ, ద్వితీయ, సంవత్సరం విదార్థులకు షెడ్యూల్ ప్రకారం ప్రయోగ పరీక్షలు నిర్వహించనున్నారు. జిల్లాలో ప్రయోగ పరీక్షలకు, సైన్స్ ద్వితీయ సంవత్సరం విద్యార్థుల సంఖ్య 928 కాగా, ఒకేషనల్ విద్యార్థుల సంఖ్య 559 ఉన్నారు. జిల్లా వ్యాప్తముగా 11 ప్రభుత్వ ప్రభుత్వరంగ కళాశాలలు, 2 ప్రైవేట్ జూనియర్ కళాలు పరీక్ష కేంద్రాలుగా అధికారులు గుర్తించారు. ప్రతి రోజు ఉదయం 9.00 గం నుండి 12. గంటల వరకు మొదటి సెషన్, మధ్యాహ్నం 12.00 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు రెండవ సెషన్‌గా పరీక్షలు నిర్వహించనున్నారు. విద్యార్థులకు కళాశాలల పిన్సిపాల్ ద్వారా హాల్ టికెట్లు అందజేయనున్నారు. విద్యార్థులు వారి హాల్ టికెట్ లో పరీక్షా కేంద్రం, పరీక్ష తేది, సబ్జెక్టు, సెషన్ గుర్తుంచుకొని, పరీక్షా సమయం కంటే అరగంట ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకొని, పరీక్షకు హాజరుకావాల్సి ఉంటుంది.

కమిటీ ఏర్పాటు...

జిల్లాలో ప్రయోగ పరీక్షలు సజావుగా నిర్వహించడానికి జిల్లా పరీక్షల నిర్వాహణ కమిటి" ఏర్పాటైంది. కన్వీనర్ జిల్లా ఇంటర్ మీడియట్ అధికారి కాస దేవరాజం, కమిటీ సభ్యులు గా ప్రిన్సిపల్ యం. శరదతి, జూనియర్ లెక్చరర్ సి. హెచ్.



ప్రసాద్‌లు నియమించబడ్డారు.

13న ప్రిన్సిపాల్, నిర్వహణ అధికారుల సమావేశం

ప్రయోగ పరీక్ష సమర్థవంతముగా నిర్వహించ డానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినప్పటికీ. ఈనెల 13న జిల్లా కేంద్రంలో ఉదయం 11 గంటలకు ఆయా కళాశాలల ప్రిన్సిపల్స్‌తోపాటు పరీక్షల నిర్వహణ అధికారులతో సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో పరీక్షా నిర్వాహణ సంబంధ నియమాలు, సూచనలు, అందజేయబడుతాయి. జిల్లాలోని ద్వితీయ సంవత్సర సైన్స్ విద్యార్థులు, మరియు ఒకేషనల్ ప్రధము, ద్వితీయ సంవత్సర విద్యార్థులు వారివారి కళాశాలల నుండి హాల్ టికెట్లు తీసుకొని, వారి పరీక్షా షెడ్యూలు ప్రకారం, పరీక్షలకు హాజరు కావలసిన విధానాలపై చర్చించనున్నారు.

జిల్లాలో పరీక్ష కేంద్రాలు...

జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా ప్రయోగ పరీక్షల నిమిత్తం 13 పరీక్ష కేంద్రాలను ఎంపిక చేశారు. మహదేవపూర్ ప్రభుత్వ జూనియర్ కళాంశాల, కాటారం ట్రైబల్ వెల్ఫేర్ బాలుర కళాశాల, గంగారం మాడల్ జూనియర్ కళాశాల, ఎడ్లపల్లి మాడల్ జూనియర్ కళాశాల, కాటారం ట్రైబల్ వెల్ఫేర్ బాలికల కళాశాల, కాటారం వివేకానంద ఒకేషన్ జూనియర్ కళాశాల, భూపాలపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల, భూపాలపల్లి వికాస్ జూనియర్ కళాశాల, చిట్యాల ప్రభుత్వ జూనియ కళాశాల, చిట్యాల సాంఘిక సంక్షేమ జూనియర్ కళాశాల, చిట్యాల మోడల్ జూనియర్ కళాశాల, కొరికిషాల మోడల్ జూనియర్ కళాశాల, గణపురం మోడల్ జూనియర్ కళాశాల ల లో ఏర్పాటు చేశారు.

సద్వినియోగం చేసుకోవాలి..కె. దేవరాజాం, జిల్లా ఇంటర్మీడియట్ విద్య అధికారి



ఈనెల 15వ తేదీ నుండి జరిగే ప్రయోగ పరీక్షలు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి. పరీక్షలకు సంబంధించిన సమాచారం కొరకు జిల్లా నోడల్ అధికారి కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేయడం జరిగింది. ఈనెల 14వ తేదీ నుండి మార్చి రెండవ తేదీ వరకు ఉదయం ఎనిమిది గంటల నుండి రాత్రి 8 గంటల వరకు కంట్రోల్ రూమ్ పనిచేస్తుంది. కావున ఈ కింది నంబర్లను సంప్రదించగలరు. ఫోన్ నంబర్లు - 08713-295541, షేక్ ఇమ్రాన్ - 800 8878060, జె. కిరణ్ - 99 51326617 ప్రయోగ పరీక్షలకు సంబంధించిన సమాచారం కొరకు విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఈ సదుపాయలను వినియోగించుకోగలరు.

విద్యుత్ కోతలతో రైతులకు గుండెకోత

- రైతులకు 24 గంటల కరెంట్ ఏమైంది ?
- నేడు కిసాన్ కాంగ్రెస్ ధర్నా
- కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క

నవతెలంగాణ - ములుగు

విద్యుత్ కోతలతో రైతులకు గుండేకోత మిగుల్చుతోందని, చేతికచ్చిన పంట ఎండిపోతుందని, సీఎం కేసీఆర్ హామీ ఇచ్చిన 24 గంటల కరెంట్ ఏమైందని కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క ప్రశ్నించారు. ములుగు మండలం రామచంద్రపూర్ గ్రామములో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్ అధ్యక్షతన ఆదివారం జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో సీతక్క మాట్లాడారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంట చేతికొచ్చే సమయంలో కరెంట్ కోతతో నీరు లేక మోడువారితే ఆ రైతన్నల మనోవేదన వర్ణనాతీతంగా ఉందన్నారు. తెలంగాణలో కరెంట్ ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియడం లేదన్నారు. రాష్ట్రంలో చేసే పనుల కంటే కేసీఆర్ చెప్పే గొప్పలే ఎక్కువగా ఉంటాయని, ఈ కరెంట్ కోతతో రుజువైందని అన్నారు. ప్రజలపై కరెంట్ ఛార్జీల రూపంలో రూ. 16వేల కోట్ల భారం వేయాలని ప్రభుత్వం చూస్తోందని విమర్శించారు. పంటలు పండే సమయంలో



కరెంట్ కట్ చేస్తున్నారని విమర్శించారు. నాణ్యమైన కరెంట్ అందించి రైతులను ఆదుకోవాలనీ, కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నేడు ములుగు జిల్లా కేంద్రంలో సబ్ స్టేషన్ ఎదుట చేపట్టే ధర్నా కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా, కిసాన్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కరి వేద రాజీ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు వాకిటి రామకష్ణ రెడ్డి,గ్రామ కమిటీ అధ్యక్షులు మూల రవీందర్, సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ క్రీడలను ప్రారంభం

కన్నాయిగూడెం గ్రామంలో యువజన సంఘం ఆధ్వర్యంలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న వాలీబాల్ క్రీడల పోటీలకు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క హాజరై మాట్లాడారు. క్రీడల్లో గెలుపు, ఓటములు స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలకు ఎదిగేందుకు కృషి చేయాలని అన్నారు. మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా, సర్పంచ్ అల్లేం సదానందం, గ్రామ కమిటీ అధ్యక్షులు అశోక్‌తో పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

ములుగు మండలం జంగాలపల్లి గ్రామానికి చెందిన పారానందుల ప్రమోద్, మేకల అంకుస్ ఇటీవల మరణించారు. బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క ఆదివారం పరామర్శించారు. మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా, మాజీ సహకార సంఘం చైర్మన్ కునూరు అశోక్ గౌడ్, బొల్లి శ్యామ్, బన్ను, ముత్యాల శ్యామ్, జనార్ధన్, భిక్షపతి, రమేష్, మేకల రవి, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ప్రయోగపరీక్షల ఏర్పాట్లు సిద్ధం

- ఫిబ్రవరి 13న నిర్వాహకుల సమావేశం

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లావ్యాప్తంగా ఈనెల 15 నుండి మార్చి 2 వరకు జరిగే ప్రయోగపరీక్షలకు సమాధాన పత్రాలు పంపణీ ప్రారంభించినట్లు జిల్లా ఇంటర్ విద్యాధికారి పి వేంకటేశ్వర్లు తెలిపారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల నిర్వహణకు కావల్సిన మెయిన్ ఆన్సర్ పత్రాలు, అడిషనల్ షీట్లు, ఎథిక్స్, ఎన్విరాన్ మెంటల్ పరీక్షకు సమాధాన పత్రాలు ఇంటర్ విద్య కార్యాలయం నుండి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాళ్ళు హాల్ టికెట్లు, బ్యాచ్ వారీ లిస్టులు డౌన్ లోడ్ చేసుకొని విద్యార్థులకు స్పష్టంగా తేదీలు, వివరాలు తెలియజేయాలని సూచించారు. ప్రతి విద్యార్థికి హాల్ టికెట్ అందజేయాలని తెలిపారు. జిల్లావ్యాప్తంగా జనరల్ 14 కేంద్రాలు, ఒకేషనల్ 4 కేంద్రాలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగ జనరల్ విద్యార్థులు 1113, ఒకేషనల్ 487 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరు అవుతున్నట్లుగా తెలిపారు. ఫిబ్రవరి 13న ఉదయం 11.30 గంటలకు ప్రయోగ పరీక్ష నిర్వాహకుల సమావేశానికి తప్పని సరిగా హాజరు కావాలని కళాశాల ప్రిన్సిపాలలకు సూచించారు.

కేటాయించిన బడ్జెట్ సవరించాలి

- రజకవృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి కుమరస్వామి

నవతెలంగాణ-ఎన్జీఓస్ కాలనీ/హనుమకొండ చౌరస్తా



రజక వృత్తిదారులకు కేటాయించిన బడ్జెట్‌ను సవరించాలని హన్మకొండ జిల్లా రజక వత్తిదారుల సంగము కార్యదర్శి కంచర్ల కుమరస్వామి అన్నారు. ఆదివారం హనుమకొండ లోని జిల్లా కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రజక వృత్తిదారుల సంక్షే మానికి తక్కువ నిధులు కేటాయింపు రూ:59 కోట్లు మాత్రమేబడ్జెట్లో నిధులు పొందుపరిచారన్నారు. ఈ బడ్జెట్ రాష్ట్ర రజక వృత్తిదారుల సంక్షేమానికి ఏమూలకు కూడా సరిపోదు కావున వెంటనే ప్రభుత్వం సవరించి రజక వత్తిదారుల, సంక్షేమ, అభివృద్ధి కోసం ప్రత్యేకంగా ఈ బడ్జెట్ సమావేశంలోనే నిధుల ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఉచిత విద్యుత్ కోసం రజక ఫెడరేషన్ బడ్జెట్ నుండి కాకుండా ప్రత్యేకంగా ఇతర వర్గాలకు ఉచిత విద్యుత్ సబ్సిడీ లాగా ప్రభుత్వమే బరించాలని కోరారు. మోడ్రన్ దోబీఘాట్ల కోసం ప్రత్యేకంగా నిధులు ఇవ్వాలని, గత సంవత్సరం కేటాయించిన నిధులు రూ:53 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేయలేదన్నారు. గత సంవత్సరం బడ్జెట్‌ను కూడా విడుదల చేయాలని హెచ్చరించారు. ఇటీవల అనేక జిల్లాలో విద్యుత్ ప్రమాదాలకు ఇస్త్రీ దుకాణాలు కాలిపోయి వత్తిదారులు ఆర్థికంగా తీవ్ర నష్టాలకు గురవుతున్నారన్నారు. వారందరినీ ఆర్థికంగా ఆదుకోవాడానికి బీమా తరహాలో ఆర్థిక పథకం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రజక వృత్తిదారుల సంక్షేమానికి వెలువడిన అన్ని రకాల జీఓలను తెలంగాణ ప్రభుత్వానికి అనువదించి అమలు చేయాలని, ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే రజకుల సామాజిక భద్రతకు ప్రత్యేక చట్టం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కళ్లెపెల్లి బాబు, ఉపాధ్యాయులు చిట్యాల మహేష్, తదితరులు పాల్గొన్నారు.


పెద్దంపేట గ్రామంలో కార్డన్ సెర్చ్

నవతెలంగాణ-మహాదేవపూర్



మహాదేవపూర్ మండలం పెద్దంపేట గ్రామంలో ఆదివారం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. మావోయిస్టుల కదలికల సమాచారం మేరకు గ్రామంలో సోదా లు చేసి ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనంతరం గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేసి ఎస్సై రాజ్ కుమార్ మాట్లాడారు. అభివృద్ధి నిరోధకులైన మావోయిస్టులకు సహకరిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. గ్రామంలో అపరిచిత వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. గ్రామంలో మత్తు పదార్థాలైన గంజాయి, గుట్కా, సారా వంటివి విక్రయించొద్దన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే మహాదేవపూర్ మండలం బొమ్మపూర్ క్రాస్ నుండి పెద్దంపేట వరకు ఉన్న కల్వర్టులను మహాదేవపూర్ ఎస్సై రాజ్ కుమార్ తన సిబ్బందితో పాటు సిఆర్పిఎఫ్ సిబ్బందితో కలిసి తనిఖీలు చేపట్టారు. కల్వర్టుల వద్ద మావోయిస్టులు మందు పాత్రలు పెట్టారన్న అనుమానంతో తనిఖీ చేసినట్టు ఎస్సై తెలిపారు. పోలీస్ సిబ్బంది, స్పెషల్ పార్టీ సీఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

2 జయశంకర్-భూపలపల్లి, ములుగు, హనుమకొండ
సోమవారం 13 ఫిబ్రవరి 2023

బండ ప్రకాష్‌ను కలిసిన నాయకులు



నవతెలంగాణ-కాజీపేట

శాసన మండలి డిప్యూటీ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన డాక్టర్ బండా ప్రకాష్‌ను హైదరాబాద్‌లోని శాసన మండలిలో స్థానిక ముదిరాజ్ సంఘం నాయకులు దువ్వ నవీన్ కలిసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు పల్లెబాయిన అశోక్, బయ్య స్వామి, పులి రజినీకాంత్, చొప్పరి సోమన్న పోలు అమర్, సంగర బాయిన చందర్, తదితరులు పాల్గొన్నారు.

నీరుకుళ్ళలో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-ఆత్మకూర్

మండలంలోని నీరుకుళ్ల గ్రామంలో ఆదివారం ధర్మరుద్ర క్లినిక్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. నిపుణులైన డాక్టర్లు పాల్గొని ప్రజలకు కావలసిన పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అనంతరం సర్పంచ్ ఎంపీటీసీని సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అర్షం బలరాం, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు అర్షం వరుణ్ గాంధీ, రవీందర్, సత్యం, విజయ్ కుమార్, సాగర్, క్రాంతి పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను ఆదివాసీ గూడాల్లో తిరగనీయొద్దు : ఆదివాసి నాయకకపోడ్



నవతెలంగాణ - ములుగు

ఆదివాసీ గుడాల్లో బీఆర్ఎస్ నాయకులను తిరుగని వ్వొద్దని, ఆదివాసీలకు సీఎం కేసీఆర్ క్షమాపణ చెప్పాలని నాయకపోడ్ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్త సురేందర్ అన్నారు. ఆదివారం మండలంలో ఏర్పాటు చేసిన సమా వేశంలో సురేందర్ మాట్లాడారు. పోడు భూములకు తాత్కా లిక పట్టాలు ఇస్తున్నామని ప్రకటిస్తూ ఆదివాసుల మనో భావాలు దెబ్బ తీసేలా సీఎం మాట్లాడారని అన్నారు. ఆదివాసీలకు సంబంధించి 6వ, 5వ షెడ్యూల గురించ కేసీఆర్‌కు తెలియదా అని ప్రశ్నించారు. ఈ షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసులకు సర్వ హక్కులు ఆదివాసీలవేనన అన్నారు. 1/70 చట్టం, పీసా చట్టం ఈ ప్రాంతంలో ఉంటా యని విస్మరించి అహంకారపూరితంగా మాట్లాడటం సరికాదన్నారు. పోడు భూములు, అంటే ఏమైనా గిరిజనుల హక్కా... అని అసెంబ్లీలో మాట్లాడటం సరికాదన్నారు. ప్రత్యేక తెగులు అంటే అర్థమే తెలియని ఇప్పటి ప్రభుత్వాలు పేదరిక దారిద్రానికి దిగువ ఉన్న వారందరినీ షెడ్యూల్డ్ ట్రైబల్‌గా గుర్తించడంతో అసలైన ట్రైబల్స్ విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ లబ్ది కోల్పోతున్నారన్నారు. ముఖ్యమంత్రి నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు. లేదంటే ఆదివాసీల ఆగ్రహానిక గురవ్వక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి నాయకుడు జిల్లా నాయకులు కొత్త సదయ్య ఆకుల కొమురయ్య అరిగిన సమ్మయ్య మోట్లపల్లి సంతోష్ అరిగెల రమేష్ చిర్ర రాజేందర్ కొత్త పెద్ద సమ్మయ్య ఈర్లరెడ్డి సారమ్మ మోట్లపల్లి సరోజన ఆకుల రవి ఆకుల రఘు అరిగేల శంకర్ అరిగెల పూర్ణచందర్ తదితరులు 50 మందికి పైగా పాల్గొన్నారు.



వేలేరు పురుషుల పొదుపు సంఘం 12వ వార్షిక మహాసభ

- నివేదిక సమర్పించిన అధ్యక్షులు అయిత రవీందర్

నవతెలంగాణ-వేలేరు

వేలేరు పురుషుల పొదుపు సంఘం 12వ వార్షిక మహాసభ అధ్యక్షులు అయిత రవిందర్ అధ్యక్షతన ఆదివారం స్థానిక జెడ్పీహెచెస్ పాఠశాల ఆవర ణలో నిర్వహించారు. సంఘం ప్రగతి నివేదికను రవీందర్ సమర్పించారు. ముల్కనూర్ పురుషుల పొదుపు సంఘం-2 ఆధ్వర్యంలో 2011లో 150 మంది సభ్యులతో మొదలై నేడు 906 మంది సభ్యులకు చేరుకుని సూమారు రూ. 70లక్షల టర్నోవర్‌తో నడుస్తోందన్నారు. వేలేరు సంఘం సభ్యులకు ఇప్పటి వరకు లక్షలాది రూపాయలు రుణాలు ఇచ్చినట్టు చెప్పారు. సంఘం లో జరిగే లావాదేవీలన్నీ కంప్యూటరీకరణ చేస్తున్నామన్నరు. సంఘం కార్యా లయం కోసం భూమి కొనుగోలు చేసి భవనం నిర్మాణం చేపట్టామన్నారు. ప్రతి సభ్యుడికి బీమా సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. ఏటా వార్షిక ఆడిట్ చేయించి మహసభ నిర్వహించి లావాదేవీలు వివరిస్తున్నామన్నారు. ప్రతి సంవత్సరం అధ్యక్షుడిని, నలుగురు సభ్యులను ఓట్ల ద్వారా ఎన్నుకుంటారని తెలిపారు. ముల్కనూర్ పురుషుల పొదుపు సంఘం-2 అధ్యక్షులు గాజుల సతీశ్, వేలేరు ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్, కాయిత రామిరెడ్డి, డైరెక్టర్లు, గనకుడు గజ్జెల్లి కుమరస్వామి, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు .



సేవలాల్ మహరాజ్ జయంతి ఉత్సవ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-భూపాలపల్లి

ఈనెల 15న జరిగే సేవాలాల్ మహారాజ్284 జయంతిని పురస్కరిం చుకొని ఉత్సవ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేష్ నాయక్ ఆదేశాల మేరకు ఆదివారం జిల్లా కేంద్రంలోని సంఘమిత్ర జూనియర్ కళాశాలలో కమిటీని ఎన్నుకున్నారు. ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షుడిగా నగవత్ రాజేష్ నాయక్, అధ్యక్షుడు భానోత్ రాజు నాయక్ ప్రధాన కార్యదర్శి అజ్మీర తిరుపతి నాయక్, ఉపాధ్యక్షులులౌడియా హరిభూషణ్, ఇస్లావత్ దేవన్ నాయక్, గుజరాత్ రాజు నాయక్, అజ్మీర సమ్మయ్య, భానోతు జుమ్ము నాయక్, నాగవత్ సుమన్ నాయక్, అజ్మీర శ్రీనివాస్, భానోతు బిక్యనాయక్, అజ్మీర శంకర్ నాయక్, బానోతు జమ్ములాల్ నాయక్, అజ్మీర రాజు నాయక్, భూక్య రాజనాయక్, భానోత్ జవహర్లాల్ నాయక్, ప్రచార కార్యదర్శులు గా సభావాట్ నాగరాజు, భానోత్ రాకేష్, నగవత్ ప్రకాష్, భానోత్ దేవేందర్, బానోతు మహేశ్వర్, నాగవత్ భాస్కర్, అజ్మీరా కిరణ్ నాయక్, నాగవత్ రాజేందర్, లౌడియా మొగిలి కార్యదర్శులుగాజి అజ్మీరా జయపాల్ నాయక్, లౌడియా మధుకర్ నాయక్, ఆంగోత్ వాగ్యనాయక్, గూగులోతు రామ్‌కిషన్, గుగులోతు సురేందర్, భానోత్ సమ్మయ్య వాంకుడోత్ లక్పతి నాయక్, భూక్య రాజనాయక్, తిరుపతినాయక్‌తోపాటు కార్యనిర్వాహకులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈనెల 15న సేవాలాల్ మహారాజ్ జయంతి అధికారికంగా జరుగుతున్నందున అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



భట్రాజు సంఘం జిల్లా కమిటీ ఎన్నిక

- జిల్లా అధ్యక్షుడిగా ఎర్రం కిషన్ రాజు

నవతెలంగాణ-మల్హర్‌రావు

భట్రాజు సంఘం ఎన్నికలను ఆదివారం కొయ్యూరులో ఎన్నుకున్నారు. భట్రాజు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు దేవరాజు విష్ణువర్ధన్ రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రతికంఠం పూర్ణచందర్ రాజు ఆదేశాల మేరకు, ఎన్నికల అధికారి చెన్న మాధవుని సీవీ జయరామ రాజు, ఎన్నికల పరిశీలకులు చెన్న మాధవుని సురేందర్ రాజు, ముఖ్య సలహాదారు పోనుగంటి దయాకర్ రాజు ఆధ్వర్యంలో భూపాలపల్లి జిల్లా భట్రాజు సంఘం ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికల్లో గౌరవ అధ్యక్షులుగా ఈలపంటి రాఘవేంద్ర రాజు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా భట్రాజు సంఘం అధ్యక్షులుగా ఎర్రం కిషన్ రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ఎర్రం నర్సింహ రాజు, ప్రధాన కార్యదర్శిగా కేసిపెద్ది సంతోష్ రాజు, కోశాధికారిగా ఎర్రం అభినయ్ రాజు ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా ఎర్రం సాయి కుమార్ రాజు, ఈలపంటి మంజుల, కేశిపెద్ది సంధ్యారాణి, ఎర్రం వికాస్ రాజు, ఎర్రం రాజు వెంకటేశ్వర్ రాజు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా భట్రాజు సంఘం నూతన అధ్యక్షులు ఎర్రం కిషన్ రాజు మాట్లాడుతూ.. జిల్లా అధ్యక్షులుగా తనను ఎన్నుకున్న సభ్యులందరికీ, బట్రాజు సంఘం రాష్ట్ర నాయకులకు కతజ్ఞతలు తెలిపారు. భట్రాజుల ఐక్యతకు తమ వంతుగా కషి చేస్తానని చఎర్రం కిషన్ రాజు అన్నారు.



ఈదమ్మ ఎల్లమ్మ ఉత్సవాలు ప్రారంభం

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామంలోని బాసాని వర్గానికి చెందిన పద్మశాలీ కులస్తులు ప్రతి ఐదేండ్లకోసారి నిర్వహించుకునే ఈదమ్మ ఎల్లమ్మ ఉత్సవాలు ఆదివారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. మహిళలు బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా పోచమ్మ ఆలయానికి చేరుకొని మొక్కులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బాసాని చంద్రప్రకాష్, శివ మార్కండేయ ఆలయ కమిటీ చైర్మన్ బాసాని సూర్య ప్రకాష్, కుల పెద్దలు జనార్ధన్, శ్రీనివాస్, సదాశివుడు, లక్ష్మీనారాయణ, చంద్రమౌళి, సుబ్రహ్మణ్యం, రవి, ప్రకాష్, వెంకటపతి, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

జీఓ-60 ప్రకారం వేతనాలు పెంచాలి : సీఐటీయూ



నవతెలంగాణ-వెంకటాపురం

గ్రామపంచాయతీ కార్మికులకు మున్సిపల్ కార్మికుల వలే జీఓ-60 ప్రకారం వేతనాలు పెంచా లని, ప్రమాద బీమా, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని పాలకుర్తి నుండి హైదరాబాద్ పట్నం వరకు పంచాయతీ కార్మికుల పాదయాత్ర ఆదివారం పాలకుర్తి లో సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ ప్రారంభించారు. పాదయాత్ర కు సంఘీభావంగా మండలం లోని అలుబాక నుండి వెంకటాపురం వరకు సంఘీభావ పాదయాత్ర ను సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 12వ తేదీన పాలకుర్తి నుండి 17 రోజులపాటు 300 కిలోమీటర్లు నాలుగు జిల్లాల్లో యాత్ర కొనసాగుతూ చివరి రోజైనా ఫిబ్రవరి 28న ఇందిరా పార్క్ వద్దకు చేరుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభు త్వం పంచాయతీ కార్మికుల పట్ల నిర్లక్ష్యం చే స్తుందనిఅన్నారు. అన్ని రకాల ఉద్యోగులకు, ఇతర కార్మికులకు వేతనాలు పెంచి గ్రామ పంచాయతీ కార్మికులకు పెంచలేదని అన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుల కుటుంబానికి 5 లక్షలా ఇన్సూరెన్స్ అందించాలని అన్నారు. జీఓ -51 సవరించి మల్టీ పర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దుచేసి కేటగిరీల వారిగానే పనులు చే యించాలన్నారు. జీఓ-60 ప్రకారం పారిశుద్య కార్మికులకు రూ.15,600 వేతనం చెల్లించాలని, కారోబార్, బిల్ కలెక్టర్లకు ప్రత్యేక స్టేటస్ ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ముగింపు రోజు ఇంది రాపార్క్ వద్ద భారీ బహిరంగ సభ ఉంటుందని, అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. అయినా ప్రభుత్వం దిగిరాకపోతే కార్మికులు మరో సమ్మె పోరాటానికి కూడా సిద్ధమవుతారని తెలిపారు. పాదయాత్ర కు రైతు సంఘం జిల్లా నాయకులు వంక రాములు, తోట నాగేశ్వర్ రావు సంఘీభావం తెలిపారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కట్ల నర్సింహా చారీ, పోషాలు, యూనియన్ మండల అధ్యక్షులు ఎనమళ్ళ రంజిత్,మండల కార్యదర్శి జనగాం శ్రీను, ఉపాధ్యక్షులు రాంప్రసాద్,కార్మికులు అనూష, సావిత్రి,టి శ్రీనివాస్, టి నరేష్, రాజశేఖర్, విష్ణు,సమ్మయ్య,సందీప్, అంజిబాబు, సూర్యం శ్రీకాంత్, 70మంది కార్మికులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో అంగన్‌వాడీ టీచర్ మృతి ?



నవతెలంగాణ -తాడ్వాయి

అనుమానా స్పద స్థితిలో దామెరవాయి అంగన్‌వాడీ ఫస్ట్ సెంటర్ టీచర్ పుష్ప (36)మృతి చెందిన సంఘటన చోటు చేసు కుంది. బంధువులు తెలిపిన వివరాల ప్రకా రం ములుగు జిల్లా తాడ్వాయి మండలం దామెరవాయి గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్ పుష్ప గత నాలుగు ఐదు సంవత్సరాల నుండి భర్త బూర కొమ్ముల నాగేష్‌తో గొడవ (తగాదా) పెట్టుకుని తల్లిదండ్రుల ఊరైన ఏటూరునాగరం మండలం గోగుపెల్లి లో నివాసం ఉంటోంది. రోజు తల్లిగారి ఊరు నుండి దామెరవాయికి అప్ అండ్ డౌన్ విధు లు నిర్వహిస్తుంది. భర్త నాగేష్ తో సంబంధం లేకుండానే ఉంటోంది. అకస్మాత్తుగా శనివారం రాత్రి మృతిచెందింది. ఆమె ఒంటిపైన, ముఖం పైన గాయాలు ఉన్నట్లు తెలిసింది. ఈ విషయమై తల్లిదండ్రులు పోలిస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి పోస్టుమార్టం నిర్వహిస్తే అసలు విషయం బయటికి వచ్చేదని గ్రామ స్తులు చర్చించుకుంటున్నారు. తల్లిదండ్రులు గ్రామ పెద్దలు, బంధువులతో సంతకాలు తీసుకు న్నట్లు తెలిసింది. అసలు దామరవాయి అంగన్వాడీ టీచర్ పుష్ప అనారోగ్యంతో హార్ట్ స్ట్రోక్‌తో మృతి చెందిందా ? ఎవరైనా కొట్టి చంపారా ? అనేది అనుమానాస్పదంగా మారింది. పుష్ప మృతదేహాన్ని పోస్టుమార్టంకు ఎందుకు పంపించలేదన్న సందేహాలు ప్రజ ల్లో వ్యక్తమవుతున్నాయ.

మానవత్వం చాటుకున్న జెడ్పీ చైర్మన్

నవతెలంగాణ-ములుగు

జనగామ జిల్లా సమీపంలో వంగపల్లి క్రాస్ మధ్య హైదరాబాద్ నుండి వరంగల్ వైపు వస్తున్న కారు ఆదివారం ప్రమాదవశాత్తు బోల్తా పడి పల్టీలు కొట్టింది. కారు సేఫ్టీ బెలూ న్స్ ఓపెన్ కావడంతో అందులో ప్రయాణి స్తున్న శ్రీకర్, జగన్ క్షేమంగా చిన్నపాటి గాయాలతో బయటపడిన విషయం తెలి సిందే. ఆ మార్గం గుండా వరంగల్ నుండి హైదరాబాద్ వెళ్తున్న కుసుమ జగదీష్ మానవత్వం చాటుకొని తన సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకొని వారిని క్షేమంగా అక్కడి నుండి తన హైదరాబాద్ పర్యటనలను అర్థాంతరంగా ముగించుకొని వరంగల్ హాస్పిటల్‌కు తరలించారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలోన ఎనుకపల్లి గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యుడు గుడికందుల తిరుపతి తల్లి ఇటీవల మృతిచెందింది. ఆది వారం మండల యూనియన్ తరుపున రూ. 20వేల ఆర్థికసాయం అందించారు. యూని యన్ అధ్యక్షుడు రమేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రమేష్, కోశాధికారి కీర్తి శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, శ్రీధర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీ ఆశీర్వచనాలు

నవతెలంగాణ - శాయంపేట

మండలంలోని కొప్పుల గ్రామానికి చెందిన యువజన నాయకులు కర్రు నరేష్ సోదరుడు కర్రు ఆదయ్య లింగమ్మ దంపతుల కుమారుడు కుమారుడు మహేష్ సంఘవి వివాహ వేడుక ఆదివారం పరకాల పట్టణం లోని మయూరి గార్డెన్లో జరిగింది. ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, కొప్పుల గ్రామ సర్పంచ్ గోలి మాధురి మహేందర్ రెడ్డి, ఎంపీటీసీ మేకల శ్రీనివాస్, ఉప సర్పంచ్ అట్ల తిరుపతి, గ్రామ అధ్యక్షులు సామల మధుసూదన్, మాజీ సర్పంచ్ గుర్రం రవీందర్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

అందరికి అండగా ఉంటా...

నవతెలంగాణ-ఆత్మకూర్

నిరంతరం ఆత్మకూరు గ్రామ ప్రజల కష్టసుఖాల్లో పాల్గొంటూ ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని కాంగ్రెస్ పార్టీ జిల్లా నా యకులు పర్వతగిరి రాజు అన్నారు. ఆత్మకూర్ లో ఇటీవల మరణించిన ముగ్గురు కుటుం బాల సభ్యులను పరామర్శించి భరోసాని చ్చారు. అనంతరం వారికి ఆర్థికసాయం అం దజేశారు. పార్టీ మండల నాయకులు ఉప్పుల సుదర్శన్, జిల్లా ఓబీసీ కోఆర్డినేటర్ చిమ్మని దేవరాజు,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి తనుగుల సందీప్, పధాన కార్యదర్శి రవి, సొసైటీ డైరెక్టర్ రేవూరి జయపాల్ రెడ్డి, నియోజకవర్గ కోఆర్డినేటర్ బయ్య తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.



రామకృష్ణాపూర్‌లో అభివృద్ధి పనులు ప్రారంభం

నవతెలంగాణ - నడికూడ

మండలంలోని రామకృష్ణాపూర్ గ్రామంలో ఆదివారం పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు సర్పంచ్ పెండ్లి రాజు ఆధ్వర్యంలో రూ.60 లక్షలతో నూతన డ్రైనేజ్, సీసీ రోడ్ల పనులు ప్రారంభంచారు. ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ మండల సమన్వయ సమితి సభ్యులు హాజరరై మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నేతృ త్వంలో నడికూడ మండలానికి రూ.13 కోట్లు తెచ్చి అభివృద్ధిలో ముందుకు తీసుకువెళ్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సమన్వయ సమితి సభ్యులు దురిశెట్టి చంద్రమౌళి, నందికొండ గణపతి రెడ్డి, తిప్పర్తి సాంబశివరెడ్డి , కర్ణాకర్, చందా కుమారస్వామి, వెంకటేశ్వరరావు, పాలకవర్గం తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలు ఆవిష్కరణ

నవతెలంగాణ కాజీపేట

కాజీపేట బాపూజీ నగర్‌లో ఎమ్మార్పీఎస్ చైతన్య రాష్ట్రా సమితి కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మార్పీ ఎస్ చైతన్య రాష్ట్ర వ్యవస్థాపకులు కరవి జయరాజ్ హాజరై కరపత్రాలు ఆవిష్క రించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశమంటే మతం, కులం కాదని మనుషులు అన అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు పిల్లి క్రిస్టఫర్, రాష్ట్ర అధ్యక్షులు వక్కల కుమార్, రాష్ట్ర మహిళా అధ్యక్షులు అరుధతి, ఆటో కార్మిక సహాయ కార్యదర్శి వెంకట్, నాయకులు సుభాష్, శేఖర్, మనోజ్ కుమార్, రేణుక, కనకం తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

- పాఠశాల అభివృద్ధికితోడ్పాటందించాలి
- నిమ్స్ లైజనింగ్ అధికారి మార్త రమేష్

నవతెలంగాణ-గీసుగొండ(ఆత్మకూర్)

గీసుకొండ మండలంలోని ఏలుకుర్తి హవేలీ గ్రామ ప్రభుత్వ పాఠశాల 1968-1973 బ్యాచ్ విద్యార్థులకు, 1983 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు, నిమ్స్ హాస్పిటల్ అనుసంధాన కర్త మార్త రమేష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తన పదవతరగతి బ్యాచ్ తో పాటు నా సీనియర్ మిత్రులను ఒకే వేదిక మీదికి తీసుకురావాలని సంకల్పం తో ఈ సమావేశంయ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పూర్వ విద్యార్థులు చదువుకున్న పాఠశాల అభివృద్ధికి ఆర్థికంగా చేయూత అందించాలని కోరారు. అనంతరం రమేష్‌ను పలువురు అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఆంగ్ల కవి దామోదర్ చారి, పూర్వ విద్యార్థి ఎపీడీ శ్రీవాణి, అడ్వకట్ అనసూయ, నారాయణ రెడ్డి , స్థానిక సర్పంచ్ పుండ్రు జయపాల్ రెడ్డి, ఎంపీపీ బీమగాని సౌజన్య, సర్పంచులు ప్రకాష్, మల్లారెడ్డి, పూర్వ ఉపాధ్యాయులు లక్ష్మి నారా యణ, ఎలియాస్, రాజమౌళి, అనంత్ రెడ్డి, సర్వేషాం ,మాజీ జడ్పీటీసీ సూరం రంగారెడ్డి, మాజీ ఎంఈవో సూరం జనార్దన్ రెడ్డి, రామిరెడ్డి,ధనేకుల రాంబాబు, ప్రధానోపాధ్యాయులు బాలాకుమార్, రవికృష్ణ, సత్యనారాయణ, రవీందర్, రమేష్, సాంబయ్య, శోభ, రాజేశ్వర్‌రావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



చర్లపల్లి విద్యార్థుల విజ్ఞాన విహారయాత్ర

నవతెలంగాణ - నడికూడ

మండలంలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ ఆధ్వర్యంలో ఆదివారం హన్మకొండ జిల్లాలోని వేయి స్తంభాల ఆలయం, భద్రకాళి దేవాలయం, ఖిలా వరంగల్ కోటకు క్షేత్ర పర్యటనకు వెళ్లారు. ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ విజ్ఞాన విహార పర్యటనలు విద్యార్థులకు ప్రత్యక్ష అనుభవం ద్వారా నేర్చుకోవడానికి కొత్త అవకాశాలు అందిస్తాయన్నారు. కాకతీయుల సామ్రాజ్యం గురించి విద్యార్థులకు ప్రత్యక్ష అనుభవం ద్వారా వివరించారు. అనంతరం విజ్ఞాన్ కేంద్రంను సందర్శిం చారు. ఉపాధ్యాయులు పోలంపల్లి విజేందర్, నిగ్గుల శ్రీదేవి, మోడేం సుకన్య, బాబురావు, అంగన్వాడీ టీచర్స్ నందిపాటి సంధ్య, శీలం సరిత, తాళ్లపల్లి మంజుల, ఆయాలు అరుణ, సుశీల, సరోజన పాల్గొన్నారు.




మేడారంలో కిక్కిరిసిన జనం..

- వనదేవతలను దర్శించుకున్న ములుగు జిల్లా ప్రధాన న్యాయమూర్తి లలితా శివజ్యోతి




నవతెలంగాణ -తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. మేడారం పరిసరాలు జనంతో కిక్కిరిస్తోంది. ఆదివారం సెలవు దినం కావ డంతో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా, సరిహద్దు రాష్ట్రాల నుండి కూడా సందర్శకులు తరలివచ్చారు. జంపన్న వాగులో పుణ్య స్థానాలు ఆచరించి గద్దెల వద్దకు చేరుకొని, సమ్మక్క- సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు వన దేవతలకు ప్రత్యేక మొక్కులు చెల్లించారు. ములుగు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, ములుగు చైర్మన్ పివిపి లలితా శివజ్యోతి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి సమ్మక్క- సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు వనదేవతలను దర్శించుకున్నారు. వారికి పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు ఆధ్య ర్యంలో పూజారులు, ఎండోమెంట్ ఈవో ఆధ్వర్యంలో ఎండోమెంట్ సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పూజారులు, ఎండోమెంట్ అధికారులు శాలువాలు కప్పి, ప్రసాదం సమర్పించి వారిని ఘనం గా సన్మానించారు. స్థానిక ఎస్సై వెంకటేశ్వరరావు తన పోలీసు బలగాలతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అలాగే ములుగు ఉద్యోగ జేఏసీ నాయకులు కోరం నర్సయ్య, హైదరాబాద్‌కు చెందిన ప్రముఖులు పోతురాజు సతీష్, బండ్ల శ్రీనివాస్, వంగల సతీష్, పోచర్ల శ్రీనివాస్, బంగళ సతీష్, కుమార్ యాదవ్ తదితరులు వనదేవతలను దర్శించుకున్నారు. అలాగే మేడారం సమ్మక్క సారలమ్మను మేడ్చల్ కోర్ట్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్, ఉమ్మడి వరంగల్ జిల్లా ట్రాన్స్ కో అసిస్టెంట్ జెనరల్ మేనేజర్ రాజు చౌహన్ లు కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. యా కార్యక్రమాల్లో పూజారులు సిద్దబోయిన అరుణ్, మునీందర్ కొక్కెర కృష్ణయ్య, కాక సారయ్య, చంద గణేష్, ఎండోమెంట్ సిబ్బంది క్రాంతి, జగదీష్, రఘుపతి, వీరన్న కొప్పుల శ్యామ్, సంపత్, దోబే రమేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్, సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చేర్ప రవీందర్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు దుబాసి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు.. ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని సూరారం గ్రామంలోఆదివారం కంటి వెలుగు కోసం సర్పంచ్ నాగుల లక్ష్మణ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాటా డుతూ నేటి నుండి సూరారం గ్రామపంచాయతీలో కంటి వెలుగు కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఏఎస్ఎంలు, ఆశావర్కర్లు, కారోబార్ రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి ఒకసారి అవకాశం ఇవ్వండి : నాయిని



నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

కాంగ్రెస్ పార్టీకి ఒకసారి అవకాశం ఇవ్వండి, అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తామని హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి కోరారు. ఆదివారం వరంగల్ పశ్చిమ నియోజక వర్గంలోని 54వ డివిజన్ హనుమాన్ నగర్‌లో కాంగ్రెస్ పార్టీ జెండావిష్కరణ చేసి పాద యాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వాలు అవ లంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల చార్జ్ షీట్ ను, రాహుల్ గాంధీ సందేశాన్ని ఇంటింటికి తిరుగుతూ కరపత్రాల రూపంలో చేరవేశారు. 54 వ డివిజన్ లో ఎక్కువగా విశ్వబ్రాహ్మణ, శాలివాహన, సగర కులం వారు ఎక్కువగా నివసిస్తారన, వారిక ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ కమ్యూనిటీ హాల్స్ నిర్మిస్తామని హామీ ఇచ్చి ఒక్కటి కూడా కట్టించలేదన్నారు. డివిజన్ ను ప్రజా సమస్యలపై కుప్పలు తెప్పలుగా వినతులు వచ్చాయని, వాటిలో ఎన్ని పరిష్కరించారో శ్వేతపత్రం విడుదల చేయాలనాన్రు. కాంగ్రెస్ హయాంలో 2005 లో వేసిన డ్రైన్స్ మాత్రమే దర్శనమిస్తున్నాయని, కొత్తగా ఇప్పటివరకు విస్తరణ జరగలేదన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కొండుక ప్రదీప్ కుమార్, గ్రేటర్ కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షుడు కందికొండ చిన్న రాజు, గ్రేటర్ కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి గుంటి స్వప్న, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమాన్, ఐఎన్టీయూసీ జిల్లా చైర్మన్ కూర వెంకట్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ,బంక సంపత్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు..

లక్ష రూపాయల వితరణ



నవతెలంగాణ-బచ్చన్నపేట

లైన్స్‌క్లబ్ ఆఫ్ బచ్చన్నపేట చార్టర్ ప్రెసిడెంట్ బోడ కుంటి మల్లయ్య పుట్టినరోజు సందర్భంగా అమ్మ నాన్న అనాధాశ్రమానికి చౌటుప్పల్‌లో ఒక లక్ష రూపాయలు విరాళంగా ఇవ్వడం జరిగింది. అలాగే 50 చీరలు 50 డ్రస్సులు కూడా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోడ కుంటి మల్లయ్య చార్టర్ ప్రెసిడెంట్ ఈదులకంటి ప్రతాప్ రెడ్డి పూర్వ రీజియన్ చైర్మన్ జిల్లా రాజేశ్వర్ జోనల్ చైర్మన్ బోడగుంటి శ్రీనివాస్ కామెడీ లింగారెడ్డి బోడ కుంటి రాములక్క. మాలతి,వనజ, రమ్య వారి కుటుంబ సభ్యులు మనుమరాలు మనుమలు,ప్రభావతి,అనంతలక్ష్మి లు పాల్గొన్నారు.

బండ ప్రకాష్‌కు అభినందనలు



నవతెలంగాణ-మహబూబాబాద్

శాసనమండలి డిప్యూటీ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన బండ ప్రకాష్ ముదిరాజును మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ కమిటీ డైరెక్టర్ పెద్ది సైదులు అభినందించారు. ఆదివారం హైదరాబాదులో బండ ప్రకాష్‌ను కలిసి పుష్పగుచ్ఛనించే సన్మానించారు. బండ ప్రకాష్‌ను మండలి డిప్యూటీ చైర్మన్‌గా నియమించినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ముదిరాజుల సమస్యల పరిష్కారం కోసం బండ ప్రకాష్ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు రాజు తదితరులు పాల్గొన్నారు.

తూతూ మంత్రంగా సర్వసభ్య సమావేశం



నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలం అభివృద్ధి చెందాలంటే అధికారులు పాలకులు సమన్వయంతో పనిచేసినప్పుడే అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర పాలకులు రోజు హితబోధ చేస్తున్నప్పటికీ బచ్చన్నపేట మండలం మాత్రం అందుకు విభిన్నంగా తయారయిందనే చెప్పవచ్చు. అందుకు ఆదివారం జరిగిన సర్వసభ్య సమావేశమే సాక్షిగా నిలిచింది. వివరాలలోకి వెళితే మండల కేంద్రంలో ఆదివారం సర్వసభ్య సమావేశం ఎంపీపీ భావనల నాగజ్యోతి కృష్ణంరాజు అధ్యక్షతన నిర్వహించారు. 11 గంటలకు జరగాల్సిన సమావేశంకు ఇటు అధికారులు గానీ అటు పాలకులు కానీ ఎవరు హాజరు కాకపోవడంతో గంట ఆలస్యంతో సమావేశం ప్రారంభించినప్పటికీ అప్పటికి కూడా ఎవరు రాకపోవడం శోచనీయం. చీర 12 గంటల 30 నిమిషాలకు ఒకరిద్దరు అధికారులు ఒకరిద్దరు పాలకులు హాజరు కావడంతో సమావేశం ప్రారంభమైన అరగంట తర్వాత కొంతమంది సర్పంచులు హాజరు అయ్యారు. పంచాయతీ పరిధిలో గ్రామాలలో చేపట్టిన పనులకు బిల్లులు వస్తలేవని తాము అప్పుల పలు అవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తూ సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షుడు ఇచ్చిన పిలుపు మేరకు సమావేశంను బహిష్కరించి వెళ్లిపోయారు. తమకు బిల్లులు రాకపోవడానికి ఎంపీపీ, ఇంచార్జ్ ఎంపీడీవోల నిర్లక్ష్యమేనని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదిలా ఉంటే సమావేశానికి పూర్తిస్థాయిలో అధికారులు సైతం హాజరు కాకపోవడంతో సమావేశం అర్ధాంతరంగా ముగించారు. దీనితో ఇక్కడున్న పాలకులకు మండల అభివృద్ధిపై కాకుండా తమ జేబులను నింపుకోవడానికి ప్రయత్నిస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపీడీవో రఘురామకృష్ణ, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి, సర్పంచులు నరెడ్ల బాల్రెడ్డి, వడ్డేపల్లి మల్లారెడ్డి, మాస పేట రవీందర్ రెడ్డి, సుంకే లక్ష్మి ఏలూరి మాధవి, అధికారులు సిద్ధార్ధ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి భూమి పూజ



నవతెలంగాణ-రఘునాథపల్లి

మండలంలోని అయ్యవారిగూడెం గ్రామంలో నిర్మాణం చేస్తున్న అంబెద్కర్ విగ్రహానికి ఎంపిపి మేకల వరలక్ష్మి ఆదివారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వరలక్ష్మి మాట్లాడుతూ అంబేద్కర్ ఒక్కరి వాడు కాదని అందరివాడన్నారు. అంబేద్కర్ ఆశయాలు కొనసాగించడం కోసం అందరూ పనిచేయాలన్నారు. నూతనంగా ఏర్పడిన అయ్యవారిగూడెం గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడానికి అందరూ కలిసికట్టుగా ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు మేకల నరేందర్, గ్రామ సర్పంచ్ పార్నంది కొమురయ్య, అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు కమిటీ గౌరవ అధ్యక్షులు తాళ్లపల్లి లింగం, అధ్యక్షులు పార్నంది వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శి పార్నంది శ్రీనివాస్, కొరదికరి పార్నంది రవి, ఉపాధ్యక్షులు నాగరాజు, రాజు, సహాయ కార్యదర్శి సాంబరజు, అశోక్ కుమార్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు రాజు, కార్యదర్శి రాజీవు, కోశాధికారి రాజు, గ్రామ ఉపసర్పంచ్ సుజాత, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు వెంకటయ్య, రాజయ్య, గట్టుమల్లు, వెంకటస్వామి, కొమురయ్య, బాల కొమురయ్య, రామచంద్రు, గట్టయ్య యాదయ్య, ఎల్లమ్మ, కొమురమ్మ ప్రమీల, యాదమ్మ సాంబయ్య, మేకల యాదగిరి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

గిరిజన భూములను లాక్కోవడం అన్యాయం

నవతెలంగాణ-మహబూబాబాద్

మానుకోట జిల్లా కేంద్రంలోని సాలార్ తండాలో సర్వేనెంబర్ 255/1 పూర్వీకుల నుండి అసైన్డ్ పట్టా భూమి ఆధారం చేసుకుని జీవనం గడుపుతున్న గిరిజనులు భూమిలో 33/11 విద్యుత్ సబ్‌స్టేషన్ కోసం రెవెన్యూ అధికారులు భూములు లాక్కోవడం అన్యాయమని సేవాలాల్ సేన మానుకోట జిల్లా అధ్యక్షులు గూగుల్ నందు లాల్ నాయక్ విమర్శించారు.ఆదివారం సేవాలాల్ సేన భూములు కోల్పోయిన బాధిత రైతులను పరామర్శించారు. మహబూబాబాద్ జిల్లా అధికారులు జిల్లా ఏర్పాటులో భాగంగా గతంలో కలెక్టర్ కార్యాలయం, ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ గోడౌన్ కొరకు హరితహారం పేరుతో చాలా భూమిని గిరిజనుల నుండి లాక్కున్నారని అన్నారు. మిగిలిన కొద్దిపాటి భూమిలో గిరిజనులు గృహ నిర్మాణం చేసుకొని నివసిస్తుండగా అధికారులు మళ్ళీ వచ్చి సబ్ స్టేషన్ నిర్మాణం కోసం నిర్మించుకున్న గృహాలను కూల్చివేయడం దుర్మార్గమన్నారు.30 లక్షల ఖర్చు పెట్టి నిర్మించుకున్న ఇల్లునిఅధికారులు వచ్చి కూల్చివేయడం బాధాకరమన్నారు. గిరిజనుల భూములను అధికారులు లాక్కుంటే గిరిజన ప్రజాప్రతిని నిధులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. తక్షణమే గిరిజనులకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గిరిజన భూములు ఇవ్వకుంటే మంత్రి సత్యవతి రాథోడ్ ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సేవాలాల్ వెంకన్న నాయక్ సేవాలాల్ సేన జిల్లా ఉపాధ్యక్షులు బాదావత్ రాంబాబు నాయక్, సేవాలాల్ సేన జిల్లా అధికార ప్రతినిధి సురేష్ నాయక్ బోడ సుమన్ నాయక్ పాల్గొన్నారు.

షర్మిలా పజా ప్రస్థానం యాత్ర



నవతెలంగాణ-బచ్చన్నపేట

గాడిదకు రంగు పూసి ఆవు అని మోసం చేసే నాయకుడు కేసీఆర్ అనీ వైయస్ షర్మిల అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో చౌరస్తాలో ప్రజా ప్రస్థానం యాత్ర సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గత ఎనిమిదిన్నర సంవత్సరాలుగా తెలంగాణ ప్రజలను మోసం చేస్తూ తన కుటుంబం బాగుపడేలా లక్షల కోట్లు వెనుక వేసుకున్నారని అన్నారు. బంగారు తెలంగాణ పేరుతో తెలంగాణలో బార్లను, బెల్ట్ షాపులకు తెరచి ప్రజలను మద్యపాన వ్యసనాలుగా తయారు చేశాడన్నారు. ఇప్పటికైనా తెలంగాణలో రాజశేఖర్ రెడ్డి పాలన కొనసాగించాలంటే తమను అధికారంలోకి దీవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా కోఆర్డినేటర్ వెంకటరెడ్డి, చేవెళ్ల స్వామి బొడ్డు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

రేవంత్ రెడ్డి పాదయాత్రను విజయవంతం చేయండి

నవతెలంగాణ-పాలకుర్తి

హాత్ సె హాత్ జోడో కార్యక్రమంలో భాగంగా ఈనెల 14న పాలకుర్తి నియోజకవర్గంలో రేవంత్ రెడ్డి చేపట్టనున్న పాదయాత్రను విజయవంతం చేయాలని టిపిసిసి మెంబర్ డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్ పిలుపునిచ్చారు. ఆదివారం పాదయాత్ర సందర్భంగా పాలకుర్తి దేవరుప్పుల మండలాలను పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 14న పాలకుర్తి నియోజకవర్గంలోని దేవరుప్పుల మండలానికి పాదయాత్ర చేరుకుంటుందని దేవరుప్పుల మండలంలోని ధర్మాపురంతో పాటు పాలకుర్తి మండలానికి పాదయాత్ర చేరుకుంటుందని తెలిపారు. పాలకుర్తి మండలంలోని మైలారం విసునూరు మీదుగా పాలకుర్తి మండల కేంద్రానికి చేరుకుంటుందని 14 సాయంత్రం జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గిరగాని కుమారస్వామి గౌడ్, రాపాక సత్యనారాయణ, గడ్డం యాక సోమయ్య, కారుపోతుల శ్రీనివాస్ గౌడ్, బైరు భార్గవ్,భాస్కర్ నాయక్, భాస్కర్, బలేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు సుభిక్షంగా ఉండాలి : ఎంపీ కవిత





నవతెలంగాణ-మహబూబాబాద్

మహిళల పసుపు కుంకుమలకు ఆరాధ్య దైవంగా పాడిపంటలు పుష్కలంగా ఉండాలని ప్రజల సుభిక్షంగా వెలసిల్లాలని మానుకోటలో నెలకొల్పిన బొడ్రాయి పోతరాజు విగ్రహాల వద్ద ఆదివారం తిరుగు వారం సందర్భంగా బిఆర్ఎస్ మానుకోట జిల్లా అధ్యక్షురాలు ఎంపీ మాలోత్ కవిత బోనం ఎత్తుకున్నారు. బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఈనెల 5వ తేదీన ప్రతిష్టించిన బొడ్రాయి పోతరాజులకు తిరుగువారం పండుగ చేశారు. తిరుగువారం పండుగను పురస్కరించుకొని కవిత బోనం చెల్లించారు. మానుకోట జిల్లా ప్రజలు సుభిక్షంగా సుఖసంతోషాలతో వెలసిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు లివర్యాల శ్రీనివాస్ రెడ్డి,ముత్యం వెంకన్న గౌడ్, డోలి సత్యనారాయణ, బోడ పర్వీరాజ్, జడ్పీ కో ఆప్షన్ మహబూబ్ పాషా ,నిమ్మల శ్రీనివాస్, దాసరి రవిష్, కర్పూరపు గోపి,పిల్లి సుధాకర్ గంగుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

బోడ్రాయి పతిష్ట పూజలో ఎంపి కవిత

కేసముద్రం రూరల్ : కేసముద్రం మండలంలోని కోరుకొండపల్లి గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి 50,001/- రూపాయలు విరాళం మహబూబాబాద్ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యురాలు మాలోత్ కవిత అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్వాయి శ్రీరామ్ రెడ్డి, మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రాం మోహన్ రెడ్డి, యసాని చెన్న మల్లారెడ్డి,బాలాజీ రెడ్డిఉప్పల్ రెడ్డి, సర్పంచ్, ఎంపీటీసీలు, పర్యాల శ్రీనివాస్ రెడ్డి,మర్రి నారాయణ రావు, మర్రి రంగ రావు, ముత్యం వెంకన్న గౌడ్‌జడ్పీ కో ఆప్షన్ మహబూబ్ పాషా,దామరకొండ ప్రవీణ్‌మేకపోతుల శ్రీనివాస్ రెడ్డి,సట్ల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్ రావు



నవతెలంగాణ-పాలకుర్తి

ఆలయ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో చండిక అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా ఆదివారం నిర్వహించిన అంకురార్పణ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి పెట్టారని తెలిపారు. ఈనెల 16 వరకు జరిగే చండిక అమ్మవారి ప్రతిష్టాపన కార్యక్రమాలను ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, పాలకుర్తి సర్పంచు వీరమనేని యాకాంతరావు, జడ్పీ ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాసరావు, జిల్లా కో ఆప్షన్ సభ్యులు ఎండి మదర్, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి సర్వర్ ఖాన్, తొర్రూర్ సొసైటీ చైర్మన్ గోనె మైసిరెడ్డి, ఆలయ ఈవో నండూరి రజిని కుమారులతో పాటు ఆలయ పాలకమండలి సభ్యులు నరసింహారెడ్డి, వేణుగోపాల్, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.



వేతనాలు పెంచాలి : పాలడుగు భాస్కర్

నవతెలంగాణ-దేవరుప్పుల

పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పని ఒత్తిడి తగ్గించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని కోరుతూ సిఐటీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ అన్నారు. ఆదివారం సాయంత్రానికి పాదయాత్ర మండలంలోని ధర్మపురం గ్రామానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా థాన్ నాయక్ స్థూపానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పాలకుర్తి నుంచే ప్రారంభించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా స్థానిక గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో పాదయాత్ర బందంతో పాటు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రాయపర్తి రాజు,అధ్యక్షుడు బత్తిని వెంకన్న,మండల అధ్యక్షుడు బస్వ రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.

చైతన్య కళా సమాఖ్య నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూర్ పట్టణంలో ఉన్న చైతన్య కళా సమాఖ్య 30 సంవత్సరాలుగా ఆహ్వానిత నాటక సమాజాల ద్వారా నాటిక పోటీలను నిర్వహిస్తూ ప్రజల ఆధారాభిమానులను చూరగొంటుందని కళా సమాఖ్య అధ్యక్షులు మన్నూరి ఉమా తెలిపారు. ఆదివారం స్థానిక రోడ్లు భవనాల శాఖ అత్యధిక గహంలో జరిగిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయస్థాయి ఆహ్వానిత నాటిక పోటీలను మార్చి నెల 12 నుండి 16 వరకు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. అధ్యక్షులుగా మన్నూరు ఉమా, అసోసియేట్ అధ్యక్షులుగా మంగళంపల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా కల్వకులను జనార్ధన్ రాజు,పట్నం శెట్టి శ్రీశైలం, బోలగాని శ్రీనివాస్,రాయిశెట్టి వెంకన్న, దొంగరి శంకర్, ప్రధాన కార్యదర్శి సుంకరనేని పినాక పాణి,ఆర్గనైజింగ్ కార్యదర్శి భూదారపు శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి బాతుక బుచ్చి రామయ్య, కోశాధికారిగా గడల శ్రీనివాస్, సహాయ కార్యదర్శి పెరుమాళ్ల రవి,ఇమ్మడి.రాంబాబు, తీగల కృష్ణారెడ్డి, జినుగ విప్లవ రెడ్డి, గట్టు నవీన్, రాయిశెట్టి యాకేందర్,పోతుల వెంకటేశ్వర రెడ్డి, కార్యదర్శులుగా గాండ్ల వెంకన్న,గజ్జల ఉపేంద్ర చారి, వజిన పెల్లి దీప, యంయస్ బాను,మాశెట్టి రమేష్, బొల్లి కపాల్, కార్యవర్గ సభ్యులు ,మంగళంపల్లి మురళి ధర్మారపు నాగన్న,మహంకాళి మల్లేష్, మంగళంపల్లి మురళి ధర్మారపు నాగన్న మహంకాళి మల్లేష్ మాచర్ల వెంకన్న,లేగల వెంకట్ రెడ్డి పొన్నోజు సలహా కమిటీ సభ్యులుగా లింగాల వెంకట్ నారాయణ గౌడ్ జినుగా సురేందర్ రెడ్డి బొంపల్లి లక్ష్మణరావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నవతెలంగాణ-కురవి

మండల కేంద్రం కురవిలో అపూర్వ ఆత్మీయ సమ్మేళనం జరిగింది. 1976-77, సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థినీ, విద్యార్థులు అందరూ హాజరై ఆనాటి తమ గురువులు నరసింహారావు, ధర్మారెడ్డి, మల్లారెడ్డి, సత్యనా రాయణలను సన్మానించి గురువులతో తమకు గల అనుబంధాన్ని గుర్తుచేసుకు న్నారు. ఆనాటి పూర్వ విద్యార్థి నేటి తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు నల్లపు సుధాకర్ మాట్లాడుతూ ఆనాడు ఎటువంటి సౌకర్యం లేకున్నప్పటికీ తామందరం వివిధ గ్రామాల నుండి నడుచుకుంటూ దాదాపు 10 కిలోమీటర్లు దూరం నుండి వచ్చి ఎంతో సంతోషంగా చదువుకునేవారమని, ఈ పాఠశాల ఎంతోమంది విద్యార్థినీ విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దినటువంటి ఘనమైన చరిత్ర ఉందని, తాము చదువుకున్నప్పటి భవన సముదాయం నేడు శిథిలా వస్థకు చేరడం ఎంతో బాధ కలిగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం కురవి సర్పంచ్ నూతక్కి పద్మనరసింహారావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం తరపున మన ఊరు-మనబడి కార్యక్రమం కింద ఈ పాఠశాల భవనానికి మరమ్మతులు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అప్పటి పూర్వ విద్యార్థులు సత్యనారాయణ, నాగేశ్వరరావు, వెంకట్ రెడ్డి, పుప్పాల బిక్షం తదితరులు పాల్గొన్నారు.

మాజీ కార్పొరేటర్‌కు సతీవియోగం

నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ మూడవ డివిజన్ మాజీ కార్పొరేటర్ వీర బిక్షపతి సతీమణి వీర పరిమళ (50) ఆదివారం అనారోగ్యంతో మరణించారు. వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్, కార్పొరేటర్లు జన్ను షిభారాణి అనిల్, అరుణ, తెలంగాణ ఉద్యమకారులు గుడిమల రవికుమార్, కేతిరి రాజశేఖర్, సొసైటీ చైర్మన్ ఇట్యాల హరికృష్ణ, అంబాల సత్యం తదితరులు పరిమళ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బిక్షపతిని పరామర్శించి ధైర్యం చెప్పారు.

ఏసీపీని కలిసిన మైనారిటీ నాయకులు

నవతెలంగాణ-మట్టెవాడ

13న ప్రారంభమయ్యే హజ్రత్ మసూక్ రబ్బాని ఉర్సు దర్గా ఉత్సవాలకు వచ్చే ప్రజల రక్షణ చర్యల ఏర్పాట్లను పర్యవేక్షించడానికి కరీమాబాదులోని ఉరుసు దర్గా కి విచ్చేసిన ఏసిపి బోనాల కిషోన్‌ను మైనారిటీ నాయకులు తవక్కల్ ట్రస్ట్ వెల్ఫేర్ చైర్మన్ ఎంఏ జబ్బర్ ఆధ్వర్యంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ట్రస్ట్ చైర్మన్ మాట్లాడుతూ వరంగల్ నగరానికి ఎంతో సేవలు చేసిన బోనాల కిషన్ మళ్లీ ఏసీపి గ రావడం ఆనందించదగ్గ విషయమని అన్నారు. కరీమాబాదులో జరిగే దర్గా ఉత్సవాల రక్షణ ఏర్పాట్ల ను దగ్గరుండి పర్యవేక్షించడం ఆనంద నియమని అన్నారు. ఈ కార్యక్రమంలో దర్గా పీఠాధిపతి నవీద్ బాబా, ఉబేద్ బాబా, మాజీ కో ఆప్షన్ నెంబర్ ఎండి చాంద్ పాషా, దస్తగిరి, మగ్దుం, ఆహమ్మద్ ఖాన్, ఎండి కలీం అజీమ్, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

ఆర్ఎంపి, పిఎంపీల క్షీరాభిషేకాలు



నవతెలంగాణ-మట్టెవాడ

ఆర్ఎంపి పీఎంపీల సమస్యల గురించి వారు పడుతున్న ఇబ్బందుల గురించి శనివారం అసెంబ్లీ సమావేశాల సందర్భంగా తూర్పు ఎమ్మెల్యే నరేందర్ ప్రస్తావించడాన్ని వరంగల్ తూర్పులోని ఆర్ఎంపి పిఎంపి డాక్టర్ల అసోసియేషన్ ఆనందంతో కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆదివారం వరంగల్ చౌరస్తాలోఆదివారం ముఖ్యమంత్రివర్యులు కెసిఆర్, కేటీఆర్, హెల్త్ మినిస్టర్ హరీష్ రావు, ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్‌ల చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు బూర్గుల రాజేశ్వరరావు వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బండి రమేష్,సిటీ అధ్యక్షులు మామిడి ఈశ్వరయ్య, సిటీ సెక్రెటరీ బుద్ధి లక్ష్మీనారాయణ, కిల వరంగల్ మండల అధ్యక్షులు నరేంద్రుల శ్రీనివాస్, సిటీ జాయింట్ సెక్రెటరీ దిద్ది సురేష్, కోట యాదగిరి, వరంగల్ మండల్ అధ్యక్షులు రాజేందర్, కంచ రాజేష్ గారు నయీమ్ పాల్గొన్నారు.

ట్రాన్స్ పోర్ట్ అథారిటీ సభ్యునిగా మనోహర్

నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ రీజనల్ ట్రాన్స్ పోర్టు అథారిటీ సభ్యునిగా వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన గోరంటాల మనోహర్ నియమితులయ్యారు. ఈమేరకు శనివారం ప్రభుత్వం నియామక ఉత్తర్వులు జారీ చేసింది. కాశిబుగ్గ ప్రాంతానికి చెందిన మనోహర్ టిఆర్ఎస్ పార్టీ చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నాడు. ఈసందర్భంగా మనోహర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో పదవి అప్పగించిన ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రులు కేటీఆర్, అజయ్, ఎర్రబెల్లిలతోపాటు స్థానిక ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన జెడ్పీటీసీ



నవతెలంగాణ-వరంగల్ డెస్క్

మండలంలోని నెల్లుట్ల గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు బూడిద అంజయ్యకి అగ్ని ప్రమాదం జరిగి ఆసుపత్రిలో చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా ఆదివారం బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి వారిని పరామర్శించి 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. వారితో పాటుగా నియోజక వర్గ వర్క్స్ కమిటీ చైర్మన్ నాగేందర్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు ధూసరి గణపతి, దిష కమిటి సభ్యులు భాగ్య గ్రామ శాఖ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్ల రాహుల్, స్థానిక వార్డు సభ్యులు జెగ్గం అశోక్, కొత్తకొండ గంగాధర్, కొండ్రా ప్రవీణ్, నల్ల విల్సన్, బోట్ల శ్రీను , పాకల విజయ్ , చిటూర్ సతీష్, నల్ల కమలాకర్ ఉన్నారు.

వీధి లైట్లు రాత్రి వెలగవు....పగలు బంద్ చేయరు!



నవతెలంగాణ-గార్ల

మండలంలోని కోట్యానాయక్ తండా పంచాయతీ పరిధిలోని ముత్తితండాలో గత మూడు వారాల నుండి కొన్ని చోట్ల వీధి లైట్లు వెలగక పోవడంతో గిరిజన ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు.గ్రామంలో ఉన్న పలు విధులతో పాటు, తండాకు వెళ్ళే ప్రధాన రోడ్డు మార్గంలో వీధి లైట్లు లేనప్పటికీ పంచాయతీ అధికారులు,సర్పంచ్ పట్టించుకోకపోవడం గమనార్హం. పంచాయతీ మొత్తంగా కేవలం రెండు గ్రామాలు మాత్రమే ఉన్నప్పటికీ పూర్తి స్థాయిలో వీధి లైట్లు వెలగటం లేదు. అనేక సార్లు సర్పంచ్‌కు, అధికారులకు చెప్పిన పట్టించుకోకపోవడం లేదని తండా వాసులు ఆరోపిస్తున్నారు.ప్రతి నెల నెల పంచాయతీలో విధి లైట్ల ఏర్పాటు కు, విద్యుత్ బిల్లులకు, పంచాయతీ పరిపాలనా వ్యవహారాలకు లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేస్తున్నప్పటికి కనీసం వీధి లైట్లు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయకపోవడం శోచనీయం అని పాలకులు, అధికారుల పని తీరుకు అద్దం పడుతుంది. వీధిలైట్లు వెలగటం లేదని ఇటివల పత్రికలో వచ్చిన సంబంధిత అధికారులు వీధి లైట్లు ఏర్పాటు చేయడం లేదంటే పంచాయతీ పాలనపై వారికి ఉన్న శ్రద్ధ ఎంటో అర్థం అవుతుందని గిరిజనులు మండిపడుతున్నారు.మారుమూల గిరిజన తండా లో గల్లి, గల్లిలు, ఇరుకుగా అసౌకర్యంగా ఉన్న రోడ్లపై రాత్రి సమయాల్లో పిల్లలు, వద్దులు నడవడానికి పడుతున్న అవస్థలు వర్ణనాతీతం. తండాలో వెలగని వీధి లైట్లు తీరు ఇలా ఉంటే... వెలుగుతున్న కొన్ని వీధి లైట్లు పగలు వరకు వెలుగుతూనే ఉంటాయి. వీధి లైట్లు అటు రాత్రులు వెలగవు. వెలిగిన వీధి లైట్లు పగలు అర్పరు అని అసహనం వ్యక్తం చేస్తున్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీల పాలన తీరుపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి వీధిలైట్లు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాలని, వెలుగుతున్న వీధి లైట్లను సకాలంలో అప్ చేసి పంచాయతీ నుండి నెల నెల చెల్లిస్తున్న విద్యుత్ బిల్లును ఆదా చేసేలా చర్యలు చేపట్టాలని గిరిజనులు కోరుతున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి వెంకటేష్‌ను వివరణ కోరగాఫోన్ స్విచ్ ఆఫ్ వచ్చింది.

గుండెపోటుతో పంచాయతీ కార్మికుడు మృతి

నవతెలంగాణ-గార్ల

మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్‌కు చెందిన గ్రామ పంచాయతీ కార్మికుడు అక్కి సైదులు(50) ఆదివారం ఉదయం గుండెపోటుతో మరణించారు. సైదులు సిపిఎం సీనియర్ నాయకులుగా మండలంలో నిర్వహించిన అనేక పోరాటాలలో చురుకుగా పాల్గొనేవారు.గ్రామ పంచాయతీ కార్మికుడుగా పని చేస్తూ స్థానిక గాంధీ పార్క్‌ను ఆహ్లాదకరంగా తీర్చి దిద్దడంలో తనవంతు పాత్ర పోషించారు. తుది శ్వాస వరకు సైదులు ఎర్ర జెండాను నమ్ముకుని ప్రజా ఉద్య మాలలో చురుకైన పాత్ర పోషించారు. సైదులు మృతదేహం పై సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, జిల్లా నాయకులు కందునూరి కవితా, భూక్య హరి, మండల నాయకులు అలవాల సత్యవతి, అలవాల రామకృషలు ఎర్ర జెండాను కప్పి పూల మాలలతో ఘనంగా నివాళులు అర్పించారు.నివాళులు అర్పించిన వారిలో కె.ఈశ్వర్ లింగం, శ్రీనివాస్, నాగరాజు, నాగేశ్వరరావు, లక్ష్మిఎస్.కె. బాజీ, మౌలానా, జడ శ్రీను,కె. ఎల్లయ్య, సిహెచ్ ఎల్లయ్య,సర్పంచ్ అజ్మీర బస్సీలాల్,ఉప సర్పంచ్ కె.మహేశ్వరావు,మాజీ పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్, గ్రామ పంచాయతీ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు బి.అప్పిరెడ్డి, బిఆర్ ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్ నాయక్,పంచాయతీ కార్మికులు తదితరులు ఉన్నారు.

కార్మికుడి మృతికి సిఐటీయు రాష్ట్ర కార్యదర్శి సంతాపం

గుండెపోటుతో మరణించిన గ్రామ పంచాయతీ కార్మికుడు అక్కి సైదులు మృతి విచారకరం అని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.సైదులు కుటుంబ సభ్యులకు సంతాప సానుభూతిని తెలిపారు.

సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి

నవతెలంగాణ-గార్ల

బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి ఫిబ్రవరి 15న రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని బహుజన సమాజ్ పార్టీ మండల ఇంచార్జ్ అజ్మీర వెంకన్న డిమాండ్ చేశారు.మండల పరిధిలోని అంజనాపురం గ్రామంలో ఆదివారం జరిగిన బిఎస్‌పి పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ గిరిజనులు సాంప్రదాయంగా జరుపుకునే బంజారా ఉత్సవాలైన తీజ్, డాటోడి ,సేవాలాల్ మహసంతాపం లాంటి అతి తక్కువ పండగలు ఉన్నప్పటికీ ప్రభుత్వం సెలవు దినాలుగా ప్రకటించకపోవడం శోచనీయం అన్నారు. గిరిజనుల హక్కుల కోసం వారిలో ఉన్న అజ్ఞానాన్ని తొలగించడం కోసం సేవా లాల్ మహరాజ్ చూపిన పోరాట పటిమ మరువలేని దని అన్నారు. లంబాడీలు దైవంగా భావించే సేవాలాల్ మహరాజ్ జయంతి రోజు ఫిబ్రవరి 15వ తేదిని సెలవు దినంగా ప్రకటించి, సేవాలాల్ జయంతిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 15న సెలవు దినంగా ప్రకటించకపోతే ఈ ప్రభుత్వానికి యావత్తు బంజారా సమాజం ఓటరు ద్వారా ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతుంది. ఈ కార్యక్రమంలో సంతోష్ కుమార్, భోజ్య, జాను, లక్ష్మి, పూరి, ద్వాలి, బహుజన సమాజ్ పార్టీ గార్ల బయ్యారం మండలాలు ఇంచార్జ్ అజ్మీర వెంకన్న, సంతోష్ కుమార్, భోజ్య, జాను, లక్ష్మి ,పూరి, కమ్ము ద్వాలి మరియు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సాయి దుర్గ ఎస్.డీ.మార్ట్ ప్రారంభోత్సవం


నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండల కేంద్రంలో శ్రీ సాయి దుర్గా(ఎస్‌డిమార్ట్) ప్రారంభోత్సవం చేసిన మహబూబాద్ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్, సతీమణి డాక్టర్ సీతామహలక్ష్మి, కేసముద్రం ఎంపీపీ ఓలం చంద్రమోహన్ కేసముద్రం స్టేషన్ సర్పంచ్ బట్టు శ్రీనివాస్ ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాయి దుర్గామార్ట్‌లో ఉన్న అన్నిరకాల వస్తువులను పరిశీలించి గృహ ఉపయోగకరమైనటువంటి వస్తువులను సీతామాలక్ష్మి ఎంపీపీ చంద్రమోహన్, సర్పంచ్ బట్టు శ్రీనివాస్ కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో పోలెపెల్లి వెంకటేశ్వర్ రెడ్డి, వోలం సత్యనారాయణ, ఆగి వెంకన్న, మర్రి రంగారావు, మాదారపు సత్యనారాయణ రావు, తొనుపూరి వెంకన్న (గిరిగిరి)వీరు నాయక్, తాటికొండ సుగుణా సాగర్, మాలె రవి, వోమ సంతోష్, గుంజపాడుగు శ్రీను, లెంకలపల్లి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.


పాఠశాలలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు

నవతెలంగాణ-పాలకుర్తి

విద్యాబుద్ధులు నేర్పిన బడికి ఏదైనా సహాయం చేయాలనే లక్ష్యంతో పూర్వ విద్యార్థులు కంకణ బద్ధులయ్యారు. మండల కేంద్రంలో గల ఉన్నత పాఠశాలకు చెందిన 1993-94 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు సుమారు లక్ష పది వేలతో పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని పాఠశాలలో వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. అనంతరం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకొని గత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఇదే పాఠశాలలో చదువుకొని అనేకమంది ఉన్నత శిఖరాలకు ఎదిగారని ప్రతి ఒక్కరూ పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని తెలిపారు. అనంతరం అప్పటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.



మహిళా అదృశ్యం



నవతెలంగాణ-వరంగల్ డెస్క్

కూలీ పనులకు వెళ్లిన మహిళ అదృశ్యమైన సంఘటన మండల పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. ఏఎస్సై కుమారస్వామి తెలిపిన వివరాల ప్రకారం చిన్నవంగర గ్రామానికి చెందిన కనుకుంట్ల ఎల్లమ్మ (52) తన భర్త కొమురయ్యతో కలిసి కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుంది. ఎప్పటి లాగే కూలీ పనులకు వెళ్లిన ఆమె తిరిగిరాలేదు. కుమారుడు కనుకుంట్ల నరసింహ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు.



వధూవరులకు ఆశీర్వచనాలు

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రంలోని కాళేశ్వరం గ్రామస్తులు వెన్నపురెడ్డి రాధ-తిరుపతి రెడ్డి కుమార్తె నవ్య-అభినవ్‌ల వివాహం ఆదివారం ఘనంగా జరిగింది. బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు, కాటారం సహకార బ్యాంకు చైర్మన్ చల్లా నారాయణ రెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం చెన్నూరు నియోజకవర్గ పరిధి పారుపల్లి గ్రామానికి చెందిన మంచాల లక్ష్మి-వైకుంఠం కుమారుడు మణికంఠ-సదా వివాహం చెన్నూరు విశ్వకర్మ భవన్ లో జరిగింది. వధూవరులను నారాయణరెడ్డి ఆశీర్వదించారు. ఆయనవెంట మహాదేవపూర్, కాళేశ్వరం గ్రామ ప్రజా ప్రతినిధులు, కాటారం మండల నాయకులు అజ్మీరా వేణు, గోగుల రాజేష్, కాటారం గ్రామ కమిటీ అధ్యక్షులు కొండా రాము తదితరులు ఉన్నారు.



దళిత బంధు, ఇండ్లు ఇవ్వకుండా మోసం చేస్తున్న బీఆర్ఎస్

నవతెలంగాణ-ఆత్మకూర్

2014 ఎన్నికల్లో నిరుద్యోగులకు ఉద్యోగాలు, దళితులకు మూడేకాల భూమి, డబుల్ బెడ్రూమ్ ఇండ్లు ఇస్తానని చెప్పిన సీఎం కేసీఆర్ నేడు హామీలను ఒక్కటి కూడా అమలు చేయకుండా 2018లో మళ్ళీ బీఆర్ఎస్‌ను గెలిపిస్తే నిరుద్యోగులకు 3వేల నిరుద్యోగ భృతి, రైతులకు రుణమాఫీ, దళిత బంధు ఇవ్వకుండా ఇప్పుడు మళ్ళీ ఓట్లు అడగడానికి వస్తే బీఆర్ఎస్ నాయకులను తరిమి కొట్టాలని బీజేపీ రాష్ట్ర నాయకులు సిరంగి సంతోష్ కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని అక్కంపేట గ్రామంలో ఇన్చార్జి రవ్వ శివప్రసాద్ ఆధ్వర్యంలో 'ప్రజాగోస-బీజేపీ భరోసా' కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిరంగి సంతోష్ కుమార్ హాజరై మాట్లాడారు. ప్రతి గ్రామంలో సిసి రోడ్లు, హరితహారం,వైకుంఠధామాలు,రైతు వేదికలు ప్రతిఒక్క అభివృద్ధి కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరిగాయన్నారు. రాష్ట్రాన్ని బీఆర్ఎస్ అప్పులపాలు చేసిందని, ఉద్యోగస్తులకు జీతాలు ఇవ్వడానికి కూడా నిధులు లేవని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సదానంద, ఉపాధ్యక్షులు వేణు గౌడ్,పెండ్లి రమణ,సుమన్,సాయి కష్ణ, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు వేముల సురేష పాల్గొన్నారు.

ఉచిత డ్రైవింగ్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి

నవతెలంగాణ - శాయంపేట

మండల పరిధిలోని గ్రామాలలో 18 ఏళ్ల నుండి 40 ఏళ్లలోపు యువతీ యువకులకు జిఎంఆర్ఎం ట్రస్ట్ ద్వారా అందిస్తున్న ఉచిత డ్రైవింగ్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి ఆదివారం ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని ఎస్వికేకే ఫంక్షన్ హాల్ లో ఈనెల 14న జిఎంఆర్ఎం ట్రస్ట్ ద్వారా ఉచిత డ్రైవింగ్ శిక్షణ అందిస్తున్నారని, ఆసక్తి గల యువత వారి పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఇదే ట్రస్ట్ ద్వారా ఎంతోమంది జీవితాల్లో వెలుగులు నింపుతూ, పేదలకు ఆపన్న హస్తం అందిస్తూ, యువతకు మార్గ నిర్దేశకుడుగా జిఎంఆర్ జనరల్ సెక్రెటరీ గండ్ర గౌతంరెడ్డి నిలుస్తున్నాడని కొనియాడారు. ఉచిత డ్రైవింగ్ శిక్షణ శిబిరానికి బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.



అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక







చర్చి నిర్మాణానికి పూర్తి సహకారాన్ని అందిస్తా

- ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

నవతెలంగాణ-ధర్మసాగర్

మండలంలోని తాటికాయల గ్రామంలో పరిశుద్ధ ఫాతిమా మాత నూతన దేవాలయా నిర్మాణానికి మాజీ ఉపము ఖ్యమంత్రి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి చేతుల మీదుగా ఆదివారం శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానిక విచారణ ఫాదర్ పూదోట దాసయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కష్టపడితే సాధ్యపడనిదంటూ ఏది లేదని, అందరూ సమిష్టిగా కృషి చేసి చర్చిని అతి త్వరగా నిర్మించుకోవాలని ఆకాంక్షించారు. చర్చి నిర్మాణానికి తన వంతు పూర్తి సహకారం అందిస్తానని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఫాదర్లు బాలశౌరి,థామస్ కిరణ్, స్థానిక సర్పంచ్ పెసరు రమేష్, ఎంపిటిసి ననుబాల సోమక్క చంద్రమౌళి, ఉపసర్పంచ్ బొల్లెపాక అన్నపూర్ణ కుమార్,పెద్ద పెండ్యాల మాజీ ఎంపీటీసీ తోట నాగరాజు,రాయగూడెం సర్పంచ్ వాంకుడొతు రాజమని మోగిలి,చర్చి నిర్మాణ కమిటీ అధ్యక్షులు ఎర్ర ప్రభాకర్,ప్రధాన కార్యదర్శి బొల్లెపాక రాజేష్,సంఘ పెద్దల అధ్యక్షుడు ఎర్ర రాజు,మాదిగ కుల సంఘం అధ్యక్షుడు పట్ల మీస రాజయ్య,డాన్ బొస్కో యూత్ అధ్యక్షుడు జీడీ శ్రీకాంత్, ఉపదేశి పట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బావిలోకి దూకి తల్లీకొడుకుల ఆత్మహత్య



నవతెలంగాణ - నడికూడ

మండలంలోని కంఠాత్మకూర్ గ్రామంలో ఆదివారం తల్లి ఇద్దరు కొడుకులను బావిలోకి నెట్టి తను కూడా దూకి ఆత్మ హత్యకు పాల్పడిన సంఘటన చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం బావిలో నుండి పిల్లల అరుపులు విన బడడంతో పెద్ద కుమారుడు మోటార్ పైపును పట్టుకొని ఉండగా అతన్ని స్థానికులు కాపాడారు. తల్లి చిన్న కుమారుడు నీటిలో మునగడంతో వారిద్దరు మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలు కంటత్మకూరు గ్రామానికి చెందిన మామిడి కావ్య 30 ఆమె భర్త కుమారస్వామి డ్రైవర్ వీరికి ఇద్దరు కుమారులు ఒకరు(9), ఒకరు(7) ఉన్నారు. కావ్య తల్లిదండ్రులతో భర్త కుమారస్వామి వేములవాడ తీర్థయాత్రకు వెళ్లడంతో ఎవరు లేని సమయంలో ఇంట్లో వారితో చిన్నచిన్న తగాదాలతో క్షణికావేశంలో ఇద్దరు పిల్లలను బావిలో తోసి కావ్య కూడా బావిలో దూకినట్లు తెలిపారు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు. కేసు దర్యాప్తు చేసి పూర్తి వివరాలు తెలియజేస్తామని పరకాల ఏసీపీ శివరామయ్య, దామెర ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు.

బీసీ సమస్యలపై అసెంబ్లో గలమెత్తిన ఎమ్మెల్యే శ్రీధర్ బాబు

- ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన నాయకులు



నవతెలంగాణ-మల్హార్‌రావు/మహాదేవపూర్

రాష్ట్రం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్నా ఈ రాష్ట్ర ప్రభుత్వం బీసీలలో బానిసలాగా చూస్తోందని, రాష్ట్రంలో బీసీ జనాభా 56% ఉన్నది జనాభా ఆధారంగా 20 వేల కోట్లు పెట్టాలని మాజీమంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడటంపై బీసీ సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం కొయ్యూర్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. జాతీయ అధ్యక్షులు రా జ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఎన్నోసార్లు బీసీ సంక్షేమ శాఖ ఆర్థికశాఖ మంత్రిని కలిసి బీసీ కులాల సమస్యలు వారి స్థితి గతులు వివరించి, వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఎన్నో హామీలు ఇచ్చినా అమలు కాలేదన్నారు. యాదవులకు గొర్లు ఇస్తానని చెప్పి ఇప్పటివరకు సొసైటీకి చాలామంది దరఖాస్తు పెట్టుకుని, డీడీలు కట్టి ఎదురు చూస్తున్నారని, వారిక అన్యాయం చేశారని అన్నారు. బీసీ ఫెడరేషన్లకు వేల కోట్లు కేటాయిస్తామన్న హామీ అమలు చేయ లేదన్నారు. రాష్ట్రంలో బీసీ నిరుపేద కుటుంబాలు అనేకం ఉన్నాయని ఎంబిసి చైర్మన్ ఏర్పాటుచేసి రూ.1000 కోట్లు కేటాయిస్తామన్న హామీ విస్మరంచారన్నారు. రాష్ట్ర నాయి బ్రాహ్మణులకు రూ.250 కోట్లు కేటాయిస్తామని చెప్పి కేటాయించలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా చేతివృత్తులు, బీసీ కులస్తులందరికీ బీసీబంధు ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాజకీయంగా వైద్య విద్య పరంగా రిజర్వేషన్లు కల్పించాలని, ఉద్యోగ నోటిఫికేషన్ వేయాలన్నారు. రాష్ట్రంలో మున్నూరు కాపులతోపాటు గౌడ్స్, జర్నలిస్టుల సమస్యలపై అసెంబ్లిలో గళమెత్తన శ్రీధర్‌బాబుకు తెలంగాణ జాతీయ బీసీ సంఘం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సఘాల నాయకులు విజయగిరి సమ్మయ్య, అక్కల బాపు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



ఫిబ్రవరి 13 ,14న దీక్షలు వాయిదా : జీఎంపీఎస్

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం (జీఎంపీఎస్) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఫిబ్రవరి 13,14 తేదీల్లో జిల్లాలో రిలే నిరాహార దీక్షలు చేయాలని రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిందని, రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 09న గొర్రెల పంపిణీ పై అసెంబ్లీలో జరిగిన చర్చలో మంత్రి శ్రీనివాస్ యాదవ్ మార్చి చివరి వారంలో రెండో విడత గొర్రెల పంపిణీ ప్రారంభిస్తామని ప్రకటించినందున రిలే నిరాహార దీక్షల కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నామని జీఎంపీఎస్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కాడబోయిన లింగయ్య తెలిపారు. ఆదివారం రాంనగర్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ప్రభుత్వం అసెంబ్లీలో ప్రకటించిన గొర్ల పంపిణీ నగదు బదిలీ ద్వారా చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే మంత్రులు, ఎమ్మెల్యేల ఇండ్ల ముందు ఆందోళన చేపడతామని హెచ్చరించారు.



కేసిఆర్ తో అప్పులు.. బీజేపీతో అభివృద్ధి : జవహర్‌లాల్

నవతెలంగాణ - ములుగు

సంపన్న రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణను సీఎం కేసీఆర్ అప్పుల పాలు చేశారని, బిజెపిని గెలిపించుకుంటేనే రాష్ట్రం అభిటఔద్ధి చెందుతుందని బిజెపి మండల అధ్యక్షుడు భూక్య జవహర్ లాల్ అన్నారు. మండలంలోని కేశవాపూర్ గ్రామంలో శక్తి కేంద్రం ఇంచార్జ్ గొల్లపెల్లి రవి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జవహర్ లాల్ మాట్లాడారు. కుటుంబ పాలనతో వేల కోట్ల అవినీతి చేసి బీఆర్ఎస్ ఏర్పాటు చేశారని, దేశాన్ని దోచుకునేందుకు సిద్ధమైన కేసీఆర్‌కు రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. ములుగు నియోజకవర్గంలో కాషాయ జెండా ఎగురవేసే విధంగా కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. గ్రామాల్లో ఎల్ఈడీ లైట్లు ,సిసి రోడ్లు, రైతు వేదికలు, వైకుంఠధామాలు వంటి అభివద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వం నిధులు ఇచ్చిందన్నారు. సొమ్ము కేంద్రానిది సోకు కేసిఆర్ ది అన్నట్లు ఇక్కడ పాలన జరుగుతోంది అన్నారు. గ్రామాల్లో ఎరువుల బస్తాల కోసం రైతులు లైన్లో చెప్పులు పాస్బుక్కులు పెట్టి ఎదురుచూసేవారని, ఎరువుల బాధలు తీర్చేందుకు ఎప్పుడో మూతపడ్డ రామగుండం ఎరువుల కర్మాగారాన్ని 6300 కోట్లతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించారని అన్నారు. తెలంగాణలో ప్రజల విద్యుత్ అవసరాలను తీర్చేందుకు రామగుండం ఎన్టీపీసీ ద్వారా 8500 కోట్లతో 4000 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని మంజూరు చేశారని, ప్రజా వైద్యం కోసం బీబీనగర్లో ఎయిమ్స్ ఆసుపత్రిని ప్రారంభించారని అన్నారు. పల్లె నుంచి పట్టణానికి అక్కడి నుంచి రాష్ట్రాలకు అనుసంధానం చేసే లింకు రోడ్లను మంజూరు చేసిన ఘనత బీజేపిదేనని అన్నారు. స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ అనేక హామీలిచ్చి అమలు చేయలేదన్నారు. బూత్ అధ్యక్షుడు పైడాకుల మల్లేష్, పచ్చిమట్ల తిరుపతి, ఒద్దుల రామ్ దాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి నగరపు రమేష్, అసెంబ్లీ కన్వీనర్ సిరికొండ బలరాం, జినుకల కష్ణాకర్ రావు, కావటి భాస్కర్, పచ్చిమట్ల రమేష్, ఫణీశ్వర్ రెడ్డి, ప్రవీణ్, తంగళ్ళపల్లి శ్రీధర్, కపాన్వేష్, రాజు పాల్గొన్నారు.